# వైధవ్యం

శ్రీ పన్యాల వేంకటరంగారావు

"నీ జన్మహక్కయిన ఆనందాన్నీ—నీ జీవితంలో మరి నీవు పొందలేకపోయినావు. అది తిరిగి నీకు నీ జీవితంలో లభిస్తుందనేనా నీ ఆశ?"

"నువ్వు పొరబడుతున్నావు వాసూ! నువ్వు అనుకునే ఆ ఆనందం వట్టి శరీరసౌఖ్యమే అని గుర్తించలేకపోతున్నావు. జీవితంలో పొందే ఆనందం అంటే అది శరీరసౌఖ్యంకింద నేనెన్నడూ తలంచను. అది పరమార్థసాధనమైన ఆనందం. హృదయ దౌర్బల్యంచేత పీడింపబడుతూవున్న వట్టి శరీరసౌఖ్యమే ఆశించే మానవులకు ప్రేమలోవున్న ఆనందం తెలీదు."

"అంటే నేనూ హృదయదౌర్బల్యం గలవారిలో జమ అనా?"

"అది నేనన్నానా?......వాసూ?"

"మరి నువ్వనేదేమిటి?......"

"అంటే నువ్వు శరీరసౌఖ్యమే ఆసిస్తున్నవన్న మాట!" వాసు నోరు మూతపడిపోయింది. జవాబే విధంగానూ ఇవ్వడానికి తోచిందికాదు. శ్యామ కళ్లలో తదేకంగా చూస్తున్నాడు. శ్యామ మళ్లీ అన్నది.

"వాసూ!...నేను ఆయన్ని మనస్ఫూర్తిగా ప్రేమించి నా హృదయం—నా సర్వస్వం అర్పించేను...అలాంటప్పుడు..."

"అది నాకు తెలుసును శ్యామా;... కాని నేను నిన్నెలా ప్రేమిస్తున్నానో నీకు తెలీకుండా వుంది."

"తెలీక ఏమిటి వాసూ!...నువ్వు కోపగించకు. నేను ధైర్యంగా చెప్తున్నాను...నువ్వేమన్నా సరే... నీది ప్రేమకాదు...వాంఛ!"

"...నువ్వేం అనుకుంటే నాకేం...నువ్వు నాక్కావాలి..."

"అది అసంభవం వాసూ...ఎందుకు అనవసరంగా బాధపడి, నన్ను కలవరపెట్టి...పాపం మది హృదయంలో తుపాను కలిగిస్తావు? నన్నీలోకంలో తలెత్తుకొని—కాస్త తిరగనివ్వవా?..."

"అయితే నామాట వినవన్నమాట..."

"ఇదితప్పితే తక్కినవిషయాలలో వింటాను... వాసూ!...ఏం...నువ్వు నన్ను తాకటంలేదూ?... నేను కిళ్లీ అందిస్తే నావేళ్ల నీకు తగలడంలేదూ?..."

"అయితే ఈజీవితంలో నీతో నాకు కలిగే ఆనందం ఇంతేనన్నమాట..."

"ఒక స్త్రీ ఒక్కపురుషుని ఆనందం లోభాగానికే పుట్టిందికాని పదిమందిలోకాదని నీకు తెలీదూ?"

"ఆ పురుషుడేవుంటే నీదగ్గరకే రాను..."

"అయితే దీనంతటికీ నా వైధవ్యమా కారణం అంటావు."

"అంతే నా దృష్టిలో..."

"నిన్ను నేనేమీ అనలేను వాసూ!—కాని—నాలోని ప్రేమ ఔన్నత్యం పొందడానికే పరిపూర్ణజ్ఞానం సంపాయించడానికే ఇంకా కొంతకాలం పోవాలి..."

ఆమె ఛటాలునలేచి అవతలకు వెళ్లిపోయింది. వాసుకూడా లేచి ఆమె చేయిపట్టుకున్నాడు.

"ఇది మనిద్దరిమంచికే చెప్తున్నాను వాసూ!... నామాట వినవూ?...

ఎవరో అటుప్రక్కే వస్తూన్న శబ్దంవిని వాసు శ్యామను వదిలేడు. ఆమె వెళ్లిపోయింది. నిరాశతో వాసు కుర్చీలో కూలపడ్డాడు.

చడీచప్పుడూ లేకుండా—వాసు... మెల్లగా మేడదిగి తడుముకొంటూ శ్యామ మంచందగ్గరకొచ్చేడు. శ్యామ నిశ్చలమైన మనస్సుతో వెల్లకితల్లాపడుకొని వున్నది. ఆమె సుందరాకారాన్ని చూసిన వాసుకు

మత్తిభమించింది. అమాంతంగా ఆమెమీదపడి కావలించుకొని—ఆమెను సంపూర్ణంగా అనుభవిద్దామా అన్నంత కామోద్రేకం కల్గింది. కాని ధైర్యంమాత్రం లేకపోయింది. గాఢమైన ఉచ్ఛ్వాసనిశ్వాసాలను వేస్తూ నిద్రపోతుంది శ్యామ.

అయిదునిమిషాలు తాళేడు వాసు. మళ్లీ ఆమె కదలుతుందేమో అని. కాని ఆమందు బాగాపనిచేసింది. శ్యామను మత్తెక్కించింది. మూసినకన్ను తెరవనియ్య లేదు. ఇది ఆఖరు ప్రయత్నం!

ఆ లేతపెదిమలమీద చిన్నమందహాసం ... చిన్నచిరునవ్వు...నవనవలాడుతూన్న ఆమె లేతబుగ్గలు ...ముంగురులుతేరి ఆమె నుదుటిమీద తాండవిస్తూన్న ఆమె కురులు. ఊపిరితీస్తూంటే క్రిందకూ పైకీ కదలుతూన్న ఆమె హృదయంమీది భారం — వాసుకి పూర్తిగా మత్తెక్కించేయి......భరించుకోలేక అమాంతంగా ఆమెమీద పడిపోయి—ఆమెను నలిపి పిప్పిచేసి—ముద్దులవర్షం కురిపించి—పూర్తిగా ఆరాత్రి—శ్యామను అనుభవించగలిగేడు వాసు. ఆరాత్రి అతనికి స్వర్గంలావుంది. తన జీవితంలో ఏదైనా ఆనందం పొందగలిగే దినమొక్కటుంటే ఆరాత్రే.

◆◆◆

తెల్లవారఝామున మూడుదాకా ఆమెప్రక్కనే పడుకొన్ని మేడమీద మూడు కొట్టడంవిని గభాలున లేచి—ఆమెప్రక్క కొంత సర్ది—ఆమె వారనంతా సర్ది—ఏమీ ఎరగనివాడిలాగ మేడమీదకుపోయి—చల్లగా పడుకొన్నాడు...

◆◆◆

ప్రతిరోజూ తెల్లవారకట్ల అయిదుకు లేచే శ్యామ ఆనాడు ఏడుగంటలకు లేచింది. కాళ్లుచేతులూ—ఒళ్లంతా కొంచెం నొప్పులుగా వున్నాయి. కాని ఆమెలో ఏదో నూతనోత్సాహం బయలుదేరింది. అది ఆమె కర్థం అవలేదు—కాని...రాత్రి ఏదో జరిగినట్టు లీలగా జ్ఞాపకంవుంది. ఒక నిర్ధారణకు రాలేకపోయింది. తన మంచంక్రింద ఛెంబువాసన చూచింది. ఏదో తీయని వాసన...ఆమె అంతా గ్రహించుకొంది. ఇదంతా వాసు మోసం...అని గ్రుడ్డితనమే ఇలా చేసిందనుకొంది...మెల్లగాలేచి వాసుగదిలోకి వెళ్లింది—

"వాసూ!..." వాసు నిర్ఘాంతపోయాడు. కొంత తడబడ్డాడు. "వాసూ!... జడుస్తావేం...నాకు తెలీలేదనుకున్నావు కదూ—నీ హృదయం ఎలాంటిదీ—నీకు విప్పి ఇదివరకే నీకు చెప్పలేదూ—మత్తుమందిచ్చి—నన్ననుభవించేవు. అంతేనా—స్త్రీ శరీరమంటే కామం తీర్చుకోడానికనే నా నీవుద్దేశ్యం:—వైధవ్యం అనుభవిస్తూన్నది. నేను—ఇందుకేనా?...ఇంతే గ్రహించేవుకాని...నువ్వు లోకాన్ని ఆలోచించలేకపోయావు. క్షణికమాత్రమైన సుఖాన్ని ఆశించేవు. కలకాలం అపవాదాన్ని గుర్తించుకోలేకపోయావు...ఇంక నేనేమైతే నీకెందుకూ!... నాభర్తను నువ్వు మోసం చేసింతరువాత — నాదగ్గర—నా సంసారంలోవుంటే నా జీవాత్మ ఓరుస్తుందా?... శలవు—ఇదే శలవు. వాసూ—శలవు" అంటూ శ్యామ వెళ్లిపోతూవుండడం చూచి ఆమె నెవ్వరూ అడ్డలేక అలా నిర్ఘాంతపోయి చూస్తున్నారింటివాళ్లు. వాసు బుర్ర వంచుకొన్నాడు.


## చేతిపనుల
## వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

### కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 302 పేజీలుగల పెద్ద పుస్తకము. ధర రు 1-0-0. పోస్టుఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు, శయ్యాగృహ మర్మములు గలవు.

### దాంపత్య మర్మములు

పడకటి ముచ్చటలు, రతి సంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 9 పటములలో 102 పేజీలు గల పెద్దపుస్తకము. ధర రు. 0-8-0. పోస్టుఖర్చులు 0-5-0. కొక్కోకము, దాంపత్యమర్మములు ఒకేదఫా రెండుకొనిన పోస్టుఖర్చులతో రు. 1-12-0.

### మహారాజ పుస్తకశాల

అరుణాచలమొదలి వీధి, 18 బీటు, మద్రాసు.